(31 EPISODE)

# జీవవైవిధ్యాన్ని కాపాడుదాం

**పాత్రలు :**

| | |
|---|---|
| తరుణ్ | 6వ తరగతి చదువుతున్న విద్యార్థి- 11 సం |
| భాస్కర్ | తరుణ్ నాన్నగారు – 45సం |
| రమణ | భాస్కర్ ఫ్రెండ్ |
| టీచర్ | |
| జడ్జి | 55సం వ్యక్తి |
| లాయర్ | 40సం వ్యక్తి |
| మానవుడు | 40సం వ్యక్తి |
| అడవితల్లి | 15సం బాలిక |
| సముద్రుడు | 15సం బాలుడు |
| పర్వతం | 15సం బాలుడు |
| నేల | 15సం బాలిక |
| రాజు | 16సం బాలుడు |
| ఆవు | 15సం బాలిక |
| వ్యక్తి | 16సం బాలుడు |

తరుణ్ న్నాన్న, నేను రడీ !, రా...త్వరగా వెళ్దాం.

భాస్కర్ నేను కూడా రడీ. పద.

తరుణ్ నాన్న నేను కూడా అక్కయ్య లాగా నాటకం వేస్తా. వచ్చే సంవత్సరం తప్పకుండ వేస్తా. ఈ సారి మా క్లాస్ వాళ్ళను తీసుకోలేదు. 9th, 10th class విద్యార్థులనే తీసుకున్నారు.

భాస్కర్ అలాగె తరుణ్ వచ్చే సంవత్సరమ నీకు తప్పకుండ అవకాశం వస్తుంది. నిరాశపడకు.

తరుణ్ నాన్న వచ్చేశాం,స్కూలంత ఎంత సందడిగ ఉంది కద నాన్న.

భాస్కర్ అవును, హలో రమణ బాగున్నావా ?

రమణ హలో భాస్కర్, తను మీ అబ్బాయా ?

భాస్కర్ అవును, తరుణ్ అక్కయ్య ఫ్రెండ్ నవ్య తెలుసుకదా వాళ్ళ నాన్నగారు.

తరుణ్ నమస్తే అంకుల్.

రమణ నమస్తే, ఈసారి ప్రత్యేకమైన అంశం పై నాటకాలు వేస్తున్నారట.

తరుణ్ ఏ అంశం అంకుల్.

రమణ జీవవైవిధ్యం అనే అంశం తీసుకున్నారు తరుణ్

తరుణ్ జీవ వైవిధ్యమా, జీవవైవిధ్యం అంటే ఏమిటి ?

రమణ జీవులలో ఉన్న వైవిధ్యతనే షార్ట్ గా జీవవైవిధ్యం అంటాం. ఈ జీవవైవిధ్యం అనే పదాన్ని 1985 వ సంవత్సరంలో E.O విల్సన్ అనే శాస్త్రవేత్త మొట్ట మొదటిసారిగా ఉపయోగించాడు.

భాస్కర్ జీవవైవిధ్యాన్ని ప్రతిరోజూ మనం చూస్తూనే ఉంటాము తరుణ్. కాని అది మన సూక్ష్మ పరిశీలనలోకి సాధారణంగా రాదు. ఉదాహరణకు ఎన్ని రంగుల పూలను చూస్తాము. ఒక్క గులాబి పూలలోనే ఎన్ని రంగులు ఉంటాయి. మామిడి లో ఎన్ని వెరైటీ రుచుల పండ్లు ఉంటాయి. అంటే ఒకే జాతికి చెందిన మొక్కలలో జంతువులలో కూడా ఎన్నో తేడాలు ఉంటాయి. దీనినే జీవవైవిధ్యం అంటాం.

రమణ ఈ జీవ వైవిధ్యం అన్ని ఆవరణ వ్యవస్థలో మనకు కనిపిస్తుంటుంది. ఎడారి, అడవి, గడ్డి మైదానాలు, పర్వతాలు, సరస్సులు, నదులు, సముద్రాలు మరియు వ్యవసాయ భూములలో ఉంటుంది. ఈ ఆవరణ వ్యవస్థలో అన్ని జీవరాశులు ఒక దానిపై ఒకటి ప్రభావం చూపుతూ నిర్జీవ అంశాలయిన గాలి, నీరు నేలపై కూడా ప్రభావాన్ని చూపుతుంటాయి.

తరుణ్ జీవులలో ఇంత వైవిధ్యత ఎలా వచ్చింది నాన్న ఇన్ని రకాల మొక్కలు, జంతువులు ఇంత అద్భుతంగా ఎలా ఉద్భవించాయి నాన్న.

భాస్కర్ అవును తరుణ్ జీవవైవిధ్యము ప్రకృతి ప్రసాదించిన వరం. జన్యు పరిణామ క్రమంలో ఉద్భవించిన అత్యద్భుత జీవ సముదాయ సంపద.

తరుణ్ ఇంత వైవిధ్యత వాళ్ళ మానవులకు ఏం లాభం అంకుల్.

రమణ ప్రపంచంలో 80,000 జాతుల ఆహారపు మొక్కలు ఉన్నాయి. కాని దానిలో 20% మాత్రమె ఆహారంగా

ఉపయోగిస్తున్నాము. ఈ 20 % ఆహారపు మొక్కలను ప్రపంచంలోని అన్ని దేశాల వారు ఉపయోగించడం లేదు. ఒక్కో ప్రదేశం ఒక్కో రకమైన ఆహారపు మొక్కలను స్వీకరిస్తున్నారు. నువ్వు ఇలా ఊహించుకో ప్రపంచం మొత్తం మీద ఒకే రకమైన ఆహారపు మొక్కలను స్వీకరిస్తారానుకో ఆహారం కోసం యుద్ధాలు జరిగి లక్షలకొద్ది మానవులు చనిపోయేవారు.

తరుణ్ అవును అంకుల్ ఇంత వైవిధ్యత ఉంది కాబట్టే వృక్ష, జంతు సంపద భూమిపైనున్న మానవ కోటికి సరిపోతుంది. అయితే నాన్న మొన్న మా సైన్సు పాఠం చెప్పేటప్పుడు మా టీచర్ అన్నారు. జీవవైవిధ్యం దెబ్బతింటుంది. జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇది మానవ మనుగడకే ప్రమాదకరం అని అన్నారు నాన్న ఎందుకలా ?

భాస్కర్ ఎందుచేతనంటే ప్రకృతి నియమానుసారము ప్రతి జీవిని సృష్టించింది. మొక్కలను ఉత్పత్తిదారులుగా, జంతువులను వినియోగదారులుగా సృష్టించి ఒక దానిపై ఒకటి ఆధార పడేట్టు చేసింది. ఈ ఆహార సంబందంలో ఏ ఒక జీవి నశించిన మిగతా జీవులపై ప్రభావాన్ని చూపుతుంది. ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. దానిని నశింపజేసే హక్కు ఎవరికి లేదు. అదిగో ప్రోగ్రాం మొదలయినట్టుంది. ఇప్పుడు అక్కయ్య వేసే నాటికలు “జీవవైవిద్యం” పైననే వాటిని చూసిన తరువాత నీకు మరిన్ని వివరాలు తెలుస్తాయి.

తరుణ్ అయితే పద నాన్న. అక్కడ కూర్చుందాం.

--------------మ్యూజిక్ -----------------

టీచర్ ఈనాటి మా పాఠశాల వార్షికోత్సవానికి విచ్చేసిన గ్రామ పెద్దలకు, విద్యార్థుల తల్లి దండ్రులకు నమస్కారాలు. మా పాఠశాల వార్షికోత్సవంలో ఈ సారి ఒక ప్రత్యేకమైన అంశాన్ని తీసుకొని నాటకాలను ప్రదర్శిస్తున్నాం. నేడు అందరు ఆలోచించవలసిన అంశం జీవవైవిద్యం. మానవ కార్యకలాపాల వలన రోజుకు పదుల సంఖ్యలో జాతులు అంతరించి పోతున్నాయి. దీని వలన ఆవరణ

వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. మానవ మనుగడకే ప్రమాదం వాటిల్లబోతుంది. ఈ అంశం యొక్క ప్రాముఖ్యతను గుర్తెరిగి ఈ నాటకాలను ప్రదర్శిస్తున్నాం. మొదటగా మా విద్యార్థులు "మానవా నీకిది న్యాయమా" నాటకాన్ని ప్రదర్శిస్తారు. ఇందులో జడ్జి, లాయర్, మనిషి, అడవి తల్లి, సముద్రుడు, పర్వతం, నేల, బంట్రోతు నటించారు.

అడవితల్లి నేనెంత బాధపడుతున్నానో ... నా బాధ ఎవరికి చెప్పుకోను.

సముద్రుడు ఈ కష్టాలు ఎప్పుడు తీరుతాయో, మనకు న్యాయం జరుగుతుందా ?

పర్వతం ఈ మనుషులు ఎంత స్వార్థపరులు... మనల్నే నాశనం చేస్తున్నారు.

నేల వీళ్ళకు మనం ఎంతగ ఉపయోగపడుతున్నాం. ( ఇలా పెద్దగా మాట్లాడుకుంటు ఉంటారు.)

కోర్టు నిశ్శబ్దం, నిశ్శబ్దం జడ్జి గారు వేం చేస్తున్నారు అందరు

బంట్రోతు లేచి నిలబడండి...నమస్కారమండి

జడ్జి కూర్చోండి ఈ రోజు వాదనకు వచ్చిన కేసులెన్ని

లాయర్ నాలుగు యువరానర్

జడ్జి నాలుగింటికి ముద్దాయిలు హాజరయినారా ?

లాయర్ నాలుగింటికి ముద్దాయి ఒకడేనండి మనిషి .

జడ్జి నాలుగుకేసులకు ముద్దాయి మనిషేనా. అయితే పిలవండి.

బంట్రోతు మనిషి, మనిషి, మనిషి.

మనిషి సరే లేవయ్యా నేనే ఆ మనిషిని, ఎందుకట్ల గొంతు చించుకుంటున్నావు.

జడ్జి వాదనలు మొదలు పెట్టండి.

న్యాయవాది యువరానర్ కోట్ల సంవత్సరాలు క్రితం భూగోళం ఉద్భవించింది. కోట్ల జీవకోటికి ఆవాసంగా మారింది. మెల్ల మెల్లగా నదులు, సముద్రాలు, కొండలు, కోనలు, ప్రాణం పోసుకున్నాయి. తరువాతనే మనిషి అనేవాడు పుట్టాడు. ప్రకృతి పై ఆధారపడి బతికాడు. ప్రకృతిని ఆరాధించాడు, ప్రకృతి ద్వారానే అనేక విషయాలు

నేర్చుకున్నాడు. ఎప్పుడయితే ప్రకృతిని ఉపయోగించడం నేర్చుకున్నాడో అప్పటి నుండి మనిషి అహంభావం పెరింగింది. ప్రకృతిని పూజించడం మానేసాడు. ప్రకృతిని దోచుకోవడం మొదలు పెట్టాడు. ప్రకృతిని నాశనం చేస్తున్నాడు. ప్రకృతి ఎంతకాలమని భరిస్తుంది యువరానర్ అందుకే మీకు మొరపెట్టుకోవడానికి వచ్చారు యువరానర్.

జడ్జి సరే వాదనలు మొదలు పెట్టండి.

లాయర్ ముందుగా అడవితల్లి యువరానర్

బంట్రోతు అడవితల్లీ, అడవితల్లీ, అడవితల్లీ.

జడ్జి చెప్పమ్మా ఇంత దీనంగా కనబడుతున్నావు . నీ కష్టాలకు కారణం ఎవరు ?

అడవితల్లి అయ్యా నన్ను అడవి తల్లి అంటారు. నన్ను ఒకప్పుడు వనదేవతగా కొలిచేవారు. అడవిలోని చెట్లు చేమలు నా ప్రాణం. సకల జీవరాశులు నా బిడ్డలు, ఈ మానవుడు జన్మించినపుడు నా బిడ్డే కదా అనుకున్నాను. కాని అతనేం చేశాడు నా చెట్లు చేమల్ని నరికేస్తున్నాడు నా బిడ్డలైన అడవి జంతువులను పొట్టన పెట్టుకుంటున్నాడు జాతులకు జాతులే అంతరించి పోతున్నాయి. నేను ఇప్పుడు ఎండిన చెట్లతో బిడ్డలు లేని తల్లిగా నిస్సారంగా నిస్సత్తువగా మారిన యువరానర్. నేను వీళ్ళకు ఏం అన్యాయం చేశానని యువరానర్ నన్ను ఇంత దారుణంగా హింసిస్తున్నారు. వీరికి నేను చల్లటి గాలినిచ్చానే, వర్షానిచ్చానే ఫలాలనిచ్చానే అయినా నా ఉపయోగాలను గ్రహిస్తలేరు.

మా విన్నపం ఒకటే యువరానర్ అడవి ఎవరి ఆస్థి కాదు, ఈ చెట్ల నెవరు నాటలేదు, ఈ జీవులకు ఎవరు కూడు పెట్టి పెంచలేదు. మాపైన ఎవరికి ఎటువంటి హక్కులేదు, మా బతుకు మమ్మల్ని బతకనివ్వండి యువరానర్. ఈ మానవుల నుండి మమ్మల్ని రక్షించండి యువరానర్ మమ్మల్ని రక్షించండి (దీనంగా అంటూ అడవి తల్లి వెళ్ళి పోతుంది )

లాయర్ రెండవ ఫిర్యాది సముద్రుడు యువరానర్.

బంట్రోతు — సముద్రుడు, సముద్రుడు, సముద్రుడు.

సముద్రుడు — అయ్యా మేము ఎన్నో ఆటుపోట్లకు, సునామీలకు తట్టుకోగలుగుతున్నాం. కాని యువరానర్ ఈ మనిషి దాడికి తట్టుకోలేకపోతున్నాం. నీరు అంటే మలినాలను శుభ్రపరచేది. అలాంటిది మేమే మురికిగా తయారయ్యాము. మాలో కలిసే నడులన్నింటిని మురికి కూపంగా తయారు చేశాడు మానవుడు. గంగేచా, యమునేచా అని చేతులెత్తి మొక్కిన వాళ్ళే ముక్కు మూసుకుని నదులపై ప్రయాణిస్తున్నారు. నా ప్రక్క నుండే పరిశ్రమల నుండి వచ్చే వ్యర్ధ పదార్ధాల వల్ల నేనే కాదు, నామీద ఆధారపడిన జలచరాలు నశించిపోతుంటే నా గుండె తరుక్కుపోతుంది. యువరానర్ మానవ మనుగడ కోసమే ఉన్న మమ్మల్ని ఈ మానవుడే నాశనం చేస్తుంటే ఎలా యువరానర్. ఈ ఘోరాలను ఆపండి యువరానర్.

లాయర్ — మరొక భాదితుడు “పర్వతం” యువరానర్.

బంట్రోతు — పర్వతం, పర్వతం, పర్వతం

పర్వతం — నమస్కారమండి.

జడ్జి — ఏంటో గంభీరంగా ఉండాల్సినవాడివి ముఖంలో అంత విషాదం కనబడుతున్నదేం ?

పర్వతం — ఏం చెప్పమంటారు యువరానర్ మేరు గాంభీర్యానికి పేరుపడిన నేను తలెత్తుకొని గర్వంగా నిలబడాల్సిన నేను, గాయాలతో కృంగిపోతున్న ఖనిజాల పేరుతో కంకరాళ్ళ పేరుతో నన్ను బాంబులతో పగల గొట్టి నాతో భూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. నేను మానవుడికి ఏ హాని చేశాను యువరానర్ ఋతు పవనాలకు అడ్డుగా ఉండి వర్షాలు పడేటట్లు చేస్తున్నాను. నాపై ఎన్నో రకాల మొక్కలకు జంతువులకు ఆశ్రయం కల్పిస్తున్నాను. భూమి పొరలు దృఢంగా ఉండునట్లు చూస్తున్నాను. కాని నాకు అర్ధం కాని దొక్కటే యువరానర్ నన్ను నాశనం చేయడం వలన భూకంపాలు కలుగుతాయి. వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయి. ఎన్నో జీవులకు ఆధారం లేకుండా పోతుంది. ఇన్ని నష్టాలున్న మానవుడు నన్ను పగల కొట్టాలని చూస్తున్నాడు. ఎందుకు యువరానర్ మే

| | |
|---|---|
| | మేం పాపం చేశాము. మానవులకు ఏ ద్రోహం చేశాము. |
| లాయర్ | యువరానర్ మరొక మానవ బాధితురాలు తన గోడును విన్న వించడానికి వచ్చింది. ఆమే నేల |
| బంట్రోతు | నేల, నేల, నేల |
| జడ్జి | ఎంటమ్మ అంత బీటలు వారినావు ? |
| నేల | ఏముంది యువరానర్ అంతా మానవ కార్యకలాపాల ప్రభావం |
| జడ్జి | మానవ కార్యకలాపాల ? |
| నేల | అవును యువరానర్ ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుతమైన వనరును నేను. నేను లేకుండా జీవనమే లేదు. నేను మొక్కల పెరుగుదలకు ముఖ్యమైనదాన్ని అనేక జీవరాశులకు ఆవాసాన్ని అలాంటి నన్ను ఎంత కాలుష్యం చేస్తున్నారు. యువరానర్. ఎక్కడ ఖాళి స్థలం ఉంటె అక్కడ వ్యర్ధాలు పారవేస్తున్నారు. ముఖ్యంగా ఎన్ని సంవత్సరాలైన నాలో కలిసి పోనీ ప్లాస్టిక్ వ్యర్ధాలు నన్ను నిలువునా చీల్చివేస్తున్నాయి. పై నుంచి పడ్డ ఒక వర్షపు చుక్కను కూడా నాలోకి వెళ్ళకుండా ఈ ప్లాస్టిక్ వ్యర్ధాలు అడ్డుపడుతున్నాయి. దాంతో నాలో చుక్క నీరు లేకుండా ఎక్కడికక్కడ బీటలు వారుతున్నాయి యువరానర్. దాని వలన మానవులకు నీటి కొరత ఏర్పడుతుందని తెలిసిన ఎందుకు ఈ ప్లాస్టిక్ ను వాడుతున్నారో, ఎందుకు నేలపై పడవేస్తున్నారో అర్ధం కావడం లేదు యువరానర్. ఇక గ్రామాల విషయానికి వస్తే పంట దిగుబడి, పంట దిగుబడి అంటూ విపరీతంగా రసాయనిక ఎరువులను, రసాయనిక మందులను వాడి నాలో సారాన్ని లాగేస్తున్నారు. చివరకు నేను ఎందుకు పనికిరాని వనరుగా మిగిలిపోతున్న యువరానర్ నాకు చాలా బాధాకరంగా ఉంది యువరానర్. |
| లాయర్ | విన్నారా యువరానర్ మానవుడు తన స్వార్ధంతో తన మనుగడకు ఉపయోగపడే ప్రకృతిని ఎలా నాశనం చేస్తున్నాడో. కాబట్టి యువరానర్ మానవుల్ని కఠినంగా శిక్షించవలసిందిగా కోరుతున్నాను. |
| జడ్జి | మానవుడా ? విన్నావు కదా. ఏమిటి నీ అభిప్రాయం ? |

| | |
|---|---|
| మానవుడు | యువరానర్ నన్ను క్షమించండి. నేను, నేను ప్రకృతిని ఇంతగా నాశనం చేస్తున్నాననుకోలేదు. నేటి నా స్వార్థమే చూసుకుంటున్నాను. కాని భవిష్యత్తు తరాలవారికి జరుగుతున్న అనర్థాల గురించి ఆలోచించలేదు. నిజంగా ప్రకృతిని నాశనం చేస్తూ మానవజాతిని మనమే శాసనం చేసుకుంటున్నాం. మేం చేసేది తప్పే యువరానర్ మమ్మల్ని క్షమించండి. |
| జడ్జి | ప్రకృతి నుంచి ఉద్భవించి, ప్రకృతి నుంచే మనుగడ నేర్చుకొని ప్రకృతిని తన అవసరాలకు వినియోగించుకుంటూ నేడు ఆ ప్రకృతినే అణగదొక్కడం శోచనీయం. తన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేసుకుంటూ మానవుడు తనకు తానె మనుగడను కోల్పోతున్నాడు. ఇప్పటికైనా అడవులను సంరక్షిస్తూ, జీవజాతులను కాపాడుతూ, నదీ జలాలను పరిశుభ్రంగా ఉంచుతూ, వనరులను కాపాడుకోవాలి, లేకపోతె నేను శిక్షవేయడం కాదు, ప్రకృతే శిక్ష వేస్తుంది. ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతతో, సునామీలతో, భూకంపాలతో శిక్షిస్తుంది. అయిన మానవుడు ఇలాగే కార్యక్రమాలను కొనసాగిస్తే తన జీవితం అంధకారమవుతుంది. ఇప్పటి నుంచైనా జాగూరకతతో వ్యవహరించవలసిందిగా హెచ్చరిస్తున్నా. |
| | -----------చప్పట్లు కొడతారు------------- |
| భాస్కర్ | ఎంత హృద్యంగా ఉంది కదూ |
| రమణ | అవును నాటకంలో చెప్పిన ప్రతి అంశం అక్షర సత్యం. |
| తరుణ్ | నాకైతే నాన్న అడవితల్లి మాట్లాడుతుంటే భలే బాధ వేసింది. మానవుల మీద చాలా కోపం వచ్చింది. నాన్న ఇంకో నాటకం వెయ్యబోతున్నారు ఇదెలా ఉంటుందో – నాకు భలే క్యూరియాసిటి గా ఉంది. |
| టీచర్ | ఇప్పుడు మరొక నాటకం “జంతువులూ తిరగబడితే” ప్రకృతికి, పర్యావరణానికి హాని చేస్తే కలిగే పరిణామలేంటి. జీవ వైవిధ్యం కాపాడుకోవలసిన అవసరం ఏమిటి అని తెలియజెప్పిన వెయ్యి సంవత్సరాల నాటి గ్రీకు పురాణగాధ ఆధారంగా రూపొందించిన నాటకం ఇప్పుడు చూస్తారు. |

( జంతువులూ గోలగోలగా మాట్లాడుకుంటూ ఉన్నాయి. ఈ మనుషులకు ఎలా అయిన బుద్ధి చెప్పాలి మన నుండి ఏంటో సహాయాన్ని పొందుతూ ఎంత చులకనగా చూస్తున్నారు. మన విలువను అర్ధం చేసుకోవడం లేదు. అయితే ఏం చేద్దాం. ఆ.....సహాయ నిరాకరణ ఉద్యమం చేద్దాం. అవును అవును అలాగే చేద్దాం. ఎవరు ఏ పనులు చేయకూడదు. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవాలి. అవును, అవును అంతే సహాయనిరాకరణోద్యం జిందాబాద్, సహాయనిరాకరణోద్యం జిందాబాద్ )

---------------మ్యూజిక్-----------------------

**వ్యక్తి** మహారాజ మీరే మమ్మల్ని కాపాడాలి. ఇక ఈ బాధలు మేము పడలేం.

**రాజు** ఆవేశ పడకండి అసలు ఏం జరిగిందో వివరంగ చెప్పండి మీకు వచ్చిన కష్టం ఏమిటి ?

**వ్యక్తి** మహా ప్రభు ఏం చెప్పమంటారు. మా కష్టాలులు ఒకటా ? రెండా ? అన్ని పనులు ఎక్కడివి అక్కడే ఆగిపోతున్నాయి. గేదెలు పాలివ్వడం మానేశాయి. ఎద్దులు అరక దున్నడానికి ససేమిరా అంటున్నాయి. వేకువనే నిద్ర లేద్దామంటే కోడికూత కూడ వినిపించడం లేదు. గ్రద్దలు రాబందులు చనిపోయిన కళేబరాలు తినకపోవడం వలన ఊరంతా చెత్త పేరుకుపోయింది. ఈ జంతువులన్ని మా మీద పగబట్టాయి. మీరే ఎలాగైనా న్యాయం చేయాలి.

**రాజు** అలాగలాగె నేను కనుకుంటాను. ప్రియమైన జంతువు లారా మానవులకు ఉపయోగపడె ఏ పని చేయకూడదనే కఠినమైన నిర్ణయం ఎందుకు తీసుకున్నారు. ఆవుగారు ఈ జంతువుల తరపున మీరు చెప్పండి.

**ఆవు** మహారాజ మీరు చాలా గొప్పవారు, దయతో మా మాటలు

ఆలకించి అర్ధం చేసుకుంటారని ఆశిస్తున్నా. మా జన్మ పరుల సేవకే అంకితం. మేం ఎవ్వరికి ఏనాడు హాని చేయం. కాని మా పట్ల మీ మనుషులు క్రూరంగ ప్రవరిస్తున్నారు. పాలు పిండుకుంటారే తప్ప మేత సరిగా వేయరు. గొడ్డు చాకిరి చేయించుకుంటారు గొడ్డును బాదినట్టు బాదుతారు. కనిపించిన పాము నల్ల తరిమి తరిమి కొడతారు. ఎగిరే పిట్టలు, దుమికే కుందేళ్ళు ఏది దొరికితే దాన్ని కాల్చుకు తింటారు. మా నివాసాల గురించి చెప్పనక్కర్లేదు. వాళ్ళ అవసరాల కోసం ఎకరాల కొద్ది నరికి వేస్తున్నారు. వారి ఆధినిక జీవన విధానం వాళ్ళ గాలి, నీరు, నేల కాలుష్యం అయి మేం జీవించలేక పోతున్నాం. రసాయనిక ఎరువులతో రసాయనిక ఔషదాలతో, సెల్ టవర్ రేడియేషన్ల తో ఎన్నని చెప్పను మహారాజ అడుగడుగున మమ్మల్ని చిద్రం చేసే పనులే చేస్తున్నారు. జాతులకు జాతులే మా వాళ్ళు అంతరించిపోతుంటే చూడలేకపోతున్నాము మహారాజ. అందుకే మేము ఈ నిర్ణయం తీసుకున్నాము. మా విలువ ఏమిటో తెలియజేయాలనుకున్నాము. మేం చేసింది తప్పయితే మమ్మల్ని శిక్షించండి. ఒప్పయితే మాకు న్యాయం చేయండి.

రాజు ఈ విశాలమైన ప్రకృతిలో ప్రతి జీవికి సమానమైన హక్కు ఉంది. మానవులైనంత మాత్రానా ఎక్కువ హక్కులున్నాయని అనుకోవడం పొరపాటు. చీమలు ఏంతో మీరు అంతే ఎక్కువ తక్కువలు లేవు. జంతువులకన్న మీరు కాస్త తెలివైన వారే కావచ్చు. అలా అని అవి లేకుండా బతకగలమనే అహంకారానికి నిదర్శనం ఈ నాలుగురోజుల నుండి దుర్భరమయిన మీ జీవితాలే అద్దం పడుతున్నాయి.

ఈ ప్రకృతి పవిత్రమైనది దానిని నువ్వు సృష్టించలేవు. అభివృద్ధి పరచాను లేవు. దాని క్రమంలో దానిని నడవనీయాలి. ఆటంకా పరచడానికి ప్రయత్నిస్తే ఆపదలో పడతారు. ప్రియమైన మిత్రులారా సృష్టి ప్రళయానికి గురికాకుండా చూస్కోండి. ప్రకృతికి ప్రతికూలంగా తప్పు చేస్తే భూమి పై నుండి

జంతువులన్నీ ఒక్కొక్కటిగా అదృశ్యం అవుతాయి. అది మీ మనుగడకే ప్రమాదం. ఓ మానవులారా మీరు మంచికి మారు పేరుగా జీవించడం అలవాటు చేసుకోండి. సహజీవుల పట్ల ప్రేమతో మెలగడం నేర్చుకోండి. జంతువులూ అమాయకమైనవి, మంచి హృదయం గలవి. వాటికి మీరు సేవ చేస్తే అవి మీకు ఏంతో సేవ చేస్తాయి. మీ మనుగడ దెబ్బ తినడమే మీకు శిక్ష.

వ్యక్తి ఓ రాజా మా తప్పులను ఒప్పుకుంటున్నాం. మాకు నిజంగా జీవుల యొక్క ప్రాముఖ్యత తెలిసింది. అవి లేకపోతే ఒక్క రోజు గడవడమే దుర్లభం అయింది. ఇప్పటి వరకు మేము జంతువుల పట్ల చాలా చులకన భావన కలిగి ఉన్నాము. ఇక ముందు జంతువులను ప్రేమగా చూసుకుంటాం.వాటి ఆవరణ వ్యవస్థలు ద్వంసం చేయం. “జీవ వైవిధ్యాన్ని” కాపాడుతాం.

భాస్కర్ అద్భుతంగా ఉన్నాయి కదూ రెండు నాటికలు.

రమణ అవును జీవవైవిద్యం పట్ల సానుభూతి, దాని యొక్క అవసరాన్ని గుర్తించేటట్లుగా ఉన్నాయి.

భాస్కర్ తరుణ్ ఇప్పుడు అర్థం అయిందా. జీవవైవిధ్యాన్ని ఎందుకు కాపాడుకోవాలో.

తరుణ్ అర్థం అయింది నాన్న. ఈ నాటకాలు చూసిన తరువాత మానవ కార్యకలాపాల పై కోపం వస్తుంది. నిస్వార్ధ పరంగా మన మనుగడకు దోహద పడుతున్న ప్రకృతి సంపదను ఎలా నాశనం చేస్తున్నారు నాన్న, కాని నేను అలా కాదు నేను ప్రతి జీవిని ప్రేమిస్తా. వాటి నివాసాలను కాపాడుతా.

రమణ కనీసం మీ తరం వారైన జీవ వైవిధ్యం గురించి ఆలోచించకపోతే మరికొన్ని జాతులు రెడ్ డాటా బుక్ లో చేరిపోతాయి.

తరుణ్ రెడ్ డాటా బుక్ అంటే ఏమిటి అంకుల్.

రమణ ప్రపంచ వన్య ప్రాణుల సమాఖ్య, అంతర్జాతీయ వన్య ప్రాణుల సంరక్షణ సంఘం, అంతరించిన అంతరించిపోతున్న లేదా ఆపదలో ఉన్న మొక్కల, జంతువుల సమాచారాన్ని పుస్తక రూపంలో

ప్రచురిస్తుంది. దానిని రెడ్ డాటా బుక్ అంటాం. ఇది అంతరించి పోతున్న జాతిని సంరక్షించుకోవలసిన అవసరాన్ని తెలియజేసే సూచికగా ఉపయోగపడుతుంది.

తరుణ్ ఈ రెడ్ డాటా బుక్ ప్రకారం ఎన్ని జాతులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి అంకుల్.

రమణ బుక్ ప్రకారం ప్రపంచం అంతటా సంవత్సరానికి జాతులు లేదా రోజుకు 27 జాతులు అంతరించిపోతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవుని ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుంది.

తరుణ్ ఇంకా ఒక జాతిని కూడా రెండ్ డాటా బుక్ లోకి రానియ్యొద్దు అంకుల్.

భాస్కర్ సరే, సరే మన పిల్లలు ఎదురుచూస్తుంటారు, వెళ్ళి వాళ్ళను అభినందిద్దాము. పద రమణ.

తరుణ్ పదండి, పదండి.

***

ప్రశ్నలు

1. జీవవైవిధ్యం అనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించిన శాస్త్రవేత్త ఎవరు ? ఏ సంవత్సరంలో ఉపయోగించాడు ?
2. రెడ్ డాటా బుక్ అంటే ఏమిటి ?